RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 09- 9- 2026 సంపుటి : 6 సంచిక : 213 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

# కేసీఆర్ హత్యకు కుట్ర...

## కేసీఆర్‌కు రక్షణ కల్పించాలి









- బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే.. కేటీఆర్ సంచలన ఆరోపణలు
- కేసీఆర్‌కు భద్రతపై పోలీసులపై నమ్మకం లేదు
- మన నాయకుడు కేసీఆర్ ను మనమే కాపాడుకోవాలి
- కేసీఆర్? ఫామ్?హౌస్? కు వెళ్తుండగా కేటీఆర్? అరెస్ట్?
- హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతల అరెస్టులు
- బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద రణరంగం..
- రాళ్లు, కుర్చీలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ దాడులు

హైదరాబాద్, అభ్యుదయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. కాంగ్రెస్ నేతలు దప్పులతో ఎర్రవల్లి ఫాంహౌజ్ ముట్ట డించడానికి ప్రయత్నించిన సంద ర్భంగా.. కేసీఆర్‌ను పరామర్శిం చేందుకు, ఆయనకు రక్షణగా ఎర్రవల్లికి బయలు దేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు.. హకీంపేట వద్ద అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సంచలన ఆరోపణలకు తెరతీశారు. కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్‌పై కుట్రపూరితంగా హత్యాయత్నానికి పాల్ప డ్డాయని ఆరోపించారు. ఫామ్‌హౌస్‌కు వెళ్తున్న సమయంలో పోలీసులు కేటీఆర్‌ను అదుపులోకి తీసుకుని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని ఆరోపించారు. కేసీఆర్ ఫాంహౌజ్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. అదే సమయంలో తమ సొంత నాయకుడి నివాసానికి వెళ్తున్న బీఆర్ఎస్

మిగతా 2లో

# ప్రజాస్వామ్యం అపహాస్యం

- బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు అవమానం వెనుక ప్రభుత్వ కుట్ర
- సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి
- ప్రజల పక్షాన అన్ని విషయాలపై అసెంబ్లీలో సర్కార్‌ను నిలదీస్తాం
- కులం పట్టింపు లేని నేత కేసీఆర్
- గిరిజన నేత శిబు సోరెన్ పాదాలకు వందనం చేసి నాడు ఉద్యమంలోకి..
- రాహుల్ పుట్టుకను ఓ బీజేపీ సీఎం అవమానిస్తే ఖండించింది కేసీఆర్ కాదా?



హైదరాబాద్, అభ్యుదయం రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ చావు కోరుతూ రేవంత్‌రెడ్డి చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎక్కడ వాతలు పెట్టాలో వారికి తెలుసని హెచ్చరించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కార్డులు పంచి.. వెయ్యి రోజులైనా నెరవేర్చలేదని కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ వద్ద మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే విజయుడు సహా ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం చూడండిస్పీకర్ దళితుడు కాబట్టే కేసీఆర్ సభకు రావడం లేదనే అధికార పక్షం ఆరోపణలపై ఆయన స్పందించారు. కేసీఆర్.. సమాజాన్ని అర్థం చేసుకున్న గొప్ప నాయకుడని, రేవంత్‌రెడ్డిలా ఆయనకు కుల పట్టింపు లేదని చెప్పారు.

మిగతా 2లో

# చావు రాజకీయాలు చేయిస్తారా?



**కేసీఆర్‌ను అంతమొందించేందుకు కుట్ర**
**కేసీఆర్ నివాసం ముట్టడి రేవంత్ ఆలోచనే**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

హైదరాబాద్, అభ్యుదయం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను భౌతికంగా అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని... స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చావును కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ముఖంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ నిప్పులు చెరిగారు.



## పరిశ్రమలు ఖాళీ స్థలాలను హరిత వనాలుగా మార్చాలి

- స్థానిక వృక్ష జాతులతో గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించాలి
- నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- మియావాకి పద్ధతిలో దట్టమైన వనాలను అభివృద్ధి చేయాలి
- ఏపీ గ్రీన్ చైర్మన్ నాగబాబు

2లో



## మండపాల్లో విద్యుత్ భద్రతే ప్రధానం!

-గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫర
--ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాడిపై చర్యలేవి?



**వారికి జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుంది**
**దాడిపై అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు**
**నీ తల్లికి కాదు మా అమ్మకు అవమానం జరిగింది**
**ఘాటుగా బదులిచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్**

హైదరాబాద్,అభ్యుదయం బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ వద్ద జరిగిన అమానుష ఘటనపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, అక్కాచెల్లెమ్మలకు జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు అన్నారు. అయితే అవమానం జరిగింది నీ తల్లికి కాదు, మా అమ్మకు అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై జరిగిన దాడిలో పోలీసులపై చర్యలను మంత్రి శ్రీధర్ బాబు పరిశీలిస్తామని అన్నారు. సబితక్క గొంతునొక్కారు, మగ పోలీసులు ఈ పని చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే.. దీనిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సునీతా లక్ష్మారెడ్డిని చీర లాగి అవమానిస్తే.. ఆ పోలీసులపై చర్యలు తీసుకోవడానికి బదులుగా వీరిపైనే కేసులు నమోదు చేసి వేధించడం ఏంటని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి, వారిపై కేసులు నమోదు చేసి వేధించడంపై హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇది గౌరవసభ కాదని, కౌరవ సభగా మారిందంటూ మండిపడ్డారు.

ఆనాడు కౌరవులకు పట్టిన గతే మీకు పడుతుందని, ఈ విషయాలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురించి మాట్లాడుతూ.. మీరంటే నాకు చాలా గౌరవం, చాలా ఇష్టం. చాలా ఏళ్ల నుంచి సభలో మీతో కలిసి పనిచేశాం. ఎమ్మెల్సీ తాతా మధు తాను స్పీకర్‌ను ఉద్దేశించి ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు.

- మిగతా 2లో పేజిలో

## చావు రాజకీయాలు చేయిస్తారా?

కేసీఆర్ నివాసమైన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌పై దాడులు చేస్తామని,
'చావు డప్పు' కొడతామని ఎమ్మెల్యే శంకర్ బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ ఉల్లంఘన అని మండిపడ్డారు. "వెయ్యి డప్పులతో కేసీఆర్ ఇల్లు ముట్టడిస్తామన్నది శంకర్ వ్యక్తిగత మాట కాదు. అది వెనుకుండి నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనే" అని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల వేళ సభ్యులను సభకు రానివ్వకుండా కేసీఆర్ ఫాంహౌస్ కు కాంగ్రెస్ శ్రేణులను పంపి దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ చావు గురించి మాట్లాడినందుకు గాను రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను నేరుగా రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ ఈ రకమైన దిగజారుడు వ్యాఖ్యలు చేస్తోందని ఎద్దేవా చేశారు.

హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తూ, మాజీ ముఖ్యమంత్రి ప్రాణాలకు హాని తలపెట్టేలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, వేముల వీరేశంలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పరిశ్రమలు ఖాళీ స్థలాలను హరిత వనాలుగా మార్చాలి

కాకినాడ, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణకు పరిశ్రమలు తమ గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించి, స్థానిక వృక్ష జాతులతో దట్టమైన పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు స్పష్టం చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు, ఉద్యోగులు సమష్టి బాధ్యతతో నిరంతరం కృషి చేసినప్పుడే పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలోని దివిస్ లేబొరేటరీస్ ను సందర్శించి, పరిశ్రమలో కొనసాగుతున్న గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, ప్లాంటేషన్ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పరిశ్రమలు తమ పరిధిలోని ఖాళీ ప్రదేశాలను వినియోగించుకుని గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించాలి. పెద్దగా పెరిగే స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇచ్చి మొక్కలు నాటాలి. అనుకూలమైన ప్రతి చోట మియావాకి పద్ధతిలో దట్టమైన వనాలను అభివృద్ధి చేయాలి. పరిశ్రమలలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలన్నింటినీ దశలవారీగా హరిత వనాలుగా మార్చాలి. నాటిన మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు.

అంతకు ముందు నాగబాబు దివీస్ పరిశ్రమ ప్రాంగణాన్ని సందర్శించి, ఇప్పటికే అభివృద్ధి చేసిన గ్రీన్ బెల్ట్, మొక్కలు నాటిన ప్రాంతాలను పరిశీలించారు. అలాగే భవిష్యత్‌లో మరింత హరిత ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు ప్రస్తుతం చేపడుతున్న ప్లాంటేషన్ కార్యక్రమంతోపాటు, భవిష్యత్‌లో గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించేందుకు రూపొందించిన ప్రణాళికలను నాగబాబు కి వివరించారు. అనంతరం దివిస్ లేబొరేటరీస్‌కు చెందిన 100 మందికి పైగా ఉద్యోగులతో కలిసి నాగబాబు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చురుకుగా పాల్గొనడాన్ని ఆయన అభినందించారు. ఇప్పటి వరకు పరిశ్రమ ప్రాంగణంలో వివిధ జాతులకు చెందిన మొత్తం 25,150 మొక్కలను నాటినట్లు పరిశ్రమ ప్రతినిధులు నాగబాబుకి తెలిపారు. అనంతరం దివిస్ లేబొరేటరీస్ ప్రతినిధులు పరిశ్రమ చేపడుతున్న సీఎస్ఆర్ కార్యక్రమాలపై నాగబాబుకి వివరాలను అందించారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవల కోసం కేటాయిస్తున్న సీఎస్ఆర్ నిధులు, వాటి వినియోగం, అలాగే సీఎస్ఆర్‌లో భాగంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

## మండపాల్లో విద్యుత్ భద్రతే ప్రధానం!

అమరావతి,: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి సూచించారు. భక్తితో పూజిద్దాం.. భద్రతతో పండుగ జరుపుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. మండపాల్లో విద్యుత్ అలంకరణలు, తాత్కాలిక విద్యుత్ వినియోగం విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గణేష్ మండపాలను విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలకు తగినంత దూరంలో ఏర్పాటు చేయాలని సీఎండీ సూచించారు. మండపాల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అలంకరణలకు నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండపాలకు అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని స్పష్టం చేశారు. విద్యుత్ వైరింగ్, ఇతర పనులను అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్లతోనే చేయించుకోవాలని సూచించారు. అధిక లోడ్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన సామర్థ్యం కలిగిన వైరింగ్, రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ పరికరాలు, వైర్లు తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పుల్లారెడ్డి సూచించారు. తడిసిన విద్యుత్ పరికరాలను చేతితో తాకరాదని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసే సమయంలో భక్తులు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. అత్యవసర వాహనాలు, సేవలకు ఆటంకం కలగకుండా మండపాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీ వరకు గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా అందించనున్నట్లు సీఎండీ పి. పుల్లారెడ్డి తెలిపారు. 500 వాట్లకు రూ.1,000, 1,000 వాట్లకు రూ.2,250
చొప్పున తాత్కాలిక విద్యుత్ సరఫరా రుసుము ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు రుసుము రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు. గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయాలు, వెబ్‌సైట మీ–సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సీఎండీ తెలిపారు.మండపాల పరిస్థితుల్లోనూ చట్టవిరుద్ధంగా విద్యుత్‌ను వినియోగించరాదని సీఎండీ హెచ్చరించారు.

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాడిపై చర్యలేవి?



(మొదటి పేజి (తరువాయి)

ఒకవేళ మీరు మిమ్మల్ని అన్నారని భావిస్తే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానంటూ విచారం వ్యక్తం చేశారు. మీ ప్రభుత్వానికి నిజంగానే ఎస్సీ, ఎస్టీలపై చిత్తశుద్ధి ఉంటే డిక్లరేషన్ ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయకుండా తాళం ఎందుకు వేశారో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మహిళా ప్రజాప్రతినిధులను ప్రభుత్వం గౌరవిస్తుంది. సభాధ్యక్షుడిగా నాకు కూడా గౌరవం ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అయితే మహిళా ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారని హరీష్ రావు ప్రస్తావించగా.. మీరు చెప్పింది మేం విన్నాం. మేం చెప్పింది కూడా వినండి. హరీష్ రావు మీకు కాదు, నాకు ఉండాలి ఆవేశం. వాళ్లు అన్నది నీ తల్లిని కాదు, నా తల్లిని అవమానించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీలు నాకు సోదరిమణుల్లాంటి వారు. వారిపట్ల నాకు గౌరవం ఉంది. నా తల్లిని మాటలు అన్నారు, అనుచిత వ్యాఖ్యలు చేశారు దీనికి ఏం సమాధానం చెబుతావు హరీష్ రావు అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభలో గట్టిగానే ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద సోమవారం నాడు సభ్యుల తీరుపై మంత్రి సీతక్క అసెంబ్లీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని, స్పీకర్‌ను, ఆయన తల్లిని దూషించడం కరెక్టేనా అని నిలదీశారు. పోలీసులపై దాడి చేసిన, స్పీకర్‌ను దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభలో రూల్స్ తెచ్చిన నేతలే వాటిని ఉల్లంఘిస్తూ అసభ్యకర భాషతో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అయితే, తమ చీరలు లాగి కొట్టారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. నిజంగా దాడి జరిగితే విచారించి బాధ్యులైన పోలీసులపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని సీతక్క స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

అమరావతి,సెప్టెంబర్8
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు.

## కేసీఆర్ హత్యకు కుట్ర..



నేతలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. దీనిపై డీజీపీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ నివాసం వైపు కాంగ్రెస్ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద వందలాది మంది పోలీసులను మోహరించామని అధికారులు చెప్పినప్పటికీ.. తమ నాయకుడి భద్రత విషయంలో పోలీసులపై నమ్మకం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమ నాయకుడిని తామే కాపాడుకోవాలి అంటూ బీఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అసెంబ్లీ నుంచి కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎర్రవల్లి బయలుదేరారు. తొలుత బొల్లారం వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఆ తర్వాత హకీంపేట వద్ద కేటీఆర్, హరీశ్‌రావులను నిలిపివేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కేసీఆర్ ఇంటి వైపు వెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులకు అనుమతి ఇచ్చారా అని కేటీఆర్ పోలీసులను ప్రశ్నించారు. కేసీఆర్ నివాసం వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని పోలీసులు వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గలేదు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు బొల్లారం చౌరస్తా నుంచి ఎర్రవల్లి వైపు పాదయాత్రగా బయలుదేరారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై దృష్టి పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వం తన విధానాలను మార్చుకునే వరకు, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల తీరుపైనా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించడానికే సభను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఒక రోజు రాజకీయ విమర్శలకు కేటాయించి, మిగిలిన సమయాన్ని ప్రజా సమస్యలపై చర్చించేందుకు వినియోగించాలని సూచించారు. దళితులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. దళితబంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటివరకు నిధులు ఇవ్వలేదని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌తో మేడ్చల్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా బలగాలను మోహరించారు.

మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్? చేస్తున్నారని మాజీమంత్రి హరీశ్?రావు విమర్శించారు. సభలో సమస్యలు చర్చించకుండా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ప్రజాస్వామ్యం అపహాస్యం



కేసీఆర్ పార్టీ స్థాపించిన తర్వాత పెట్టిన మొట్టమొదటి సభను కరీంనగర్‌లో సింహగర్జన పేరిట నిర్వహించారని ఆ సభకు గిరిజన నేత శిబు సోరెన్‌ను ఆహ్వానించి ఆయన పాదాలకు నమస్కరించి ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారని కేటీఆర్ గుర్తుచేశారు. దళితురాలైన ప్రతిభాభారతి స్పీకర్‌గా ఉన్నప్పుడే డిప్యూటీ స్పీకర్‌గా కేసీఆర్ పనిచేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తమకు సిద్ధాంతకర్త అని, ఆయన పాదాలకు నమస్కరించకుండా కేసీఆర్ ఏ సభను కూడా ప్రారంభించలేదని వివరించారు. నాడు రాహుల్‌గాంధీ పుట్టుకను ఓ బీజేపీ ముఖ్యమంత్రి అవమానిస్తే ఇంత అన్యాయంగా మాట్లాడుతారా? అని ఖండించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు.రాజకీయ వార్తలు చదవండి

దళితులపై బీఆర్ఎస్‌కే చిత్తశుద్ధి

దళిత స్పీకర్ అని సీఎం రేవంత్‌రెడ్డి ఎనలేని ప్రేమ చూపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తాము దళితబంధు కింద రూ.10లక్షలు ఇస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ మొత్తాన్ని రూ.12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రూ.6లక్షలు ఇస్తామన్న హామీని అమలుచేసి చూపాలని సవాల్ విసిరారు. అసైన్డ్ భూములకు పట్టాలు, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 30శాతం ఏమైందని నిలదీశారు. అన్ని కాంట్రాక్టులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మేఘా కృష్ణారెడ్డికే కట్టబెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

ఎస్సీలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉన్నది కాబట్టే రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేశామని చెప్పారు. ఒక్కో ఆడబిడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.82,500 బాకీ పడ్డారని, రుణమాఫీ, రూ.15వేల రైతుభరోసా, మూడు సార్లు ఎగ్గొట్టిన రైతుబంధు కోసం రైతులు, నిరుద్యోగ భృతి, విద్యాభరోసా కార్డులు, రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్టు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్, కులవృత్తుల వారికి ఆదరణ కరువైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు

# ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు

### ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ




న్యూఢిల్లీ,సెప్టెంబర్8 అంతర్జాతీయ వేదికపై ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్ మెంట్లతో వాణిజ్య సంబంధాలపై బ్రిటన్ (యూకే) ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతితో పాటు ఫైనాన్సింగ్, నిర్మాణ రంగం వంటి సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బ్రిటన్ తీసుకున్న ఈ కీలక నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా సైతం మద్దతు ప్రకటించడమే కాకుండా, తాము కూడా ఈ నిషేధంలో భాగస్వామ్యం పంచుకోనున్నట్లు వెల్లడించాయి. వెస్ట్ బ్యాంక్‌లోని పలు ప్రాంతాల్లో 'సెటిలర్ టెర్రరిస్టులు' పాలస్తీనియన్లపై జాతి నిర్మూలనకు పాల్పడుతున్నారని బ్రిటన్ విదేశాంగ మంత్రి ఎడ్ మిలిబాండ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా ప్రజల ఇళ్లను కూల్చివేయడం, రహదారులు, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సమాజం కళ్లముందే పాలస్తీనాలో జరుగుతున్న ఈ పరిణామాల పట్ల తాను సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ఆండీ బర్న్‌హమ్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇజ్రాయెల్ విషయంలో యూకే తన విదేశాంగ విధానంలో తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుగా దీనిని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది బ్రిటన్ ప్రభుత్వం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. బ్రిటన్ నిర్ణయంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తీవ్రంగా స్పందించాయి. ఇది 'తీవ్రమైన తప్పుడు అంచనా' అని, తమ ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడమేనని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ మండిపడ్డారు. "బ్రిటన్ మాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, మేము కూడా బ్రిటన్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి మైక్ హకబీ ఈ చర్యను 'యూదు ప్రజలపై చూపిస్తున్న వివక్ష'గా అభివర్ణించారు. దీనికి ప్రతిగా అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండవచ్చని ఆయన సంకేతాలిచ్చారు. ఈ ఉద్రిక్త పరిణామాల నేపథ్యంలో, బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం ఫోన్లో మాట్లాడినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

# శాఖలను సమూలంగా మార్చాలని అధిష్ఠానానికి చెప్పా

- నాకు మంత్రి పదవి ఇవ్వడం అధిష్ఠానం నిర్ణయం
-టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్,సెప్టెంబర్8 తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల మార్పుపై ఊహాగానాలు షికారు చేస్తున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. గాంధీ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న మంత్రుల శాఖలన్నింటినీ సమూలంగా పునర్వ్యవస్థీకరించి, కొత్త శాఖలను కేటాయించాలని తాను కాంగ్రెస్ హైకమాండ్‌కు స్పష్టమైన సూచన చేసినట్లు వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పరిధి మేరకు పార్టీ ప్రయోజనాల కోసం ఈ సలహా ఇచ్చానని... దానిపై తుది నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్ఠానం చేతిలోనే ఉందన్నారు. ఇక తనను మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై స్పందిస్తూ... ఆ విషయాలన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేశానని తెలిపారు. ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే బాధ్యత కలిగిన పీసీసీ అధ్యక్షుడిగా నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.

# డీఎస్సీలో అక్రమాలు జరిగాయి

### లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి- వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్

అమరావతి,సెప్టెంబర్8 ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని అధికారులు చెప్పారని... దీని అర్థం డీఎస్సీలో అక్రమాలు జరిగాయని చెప్పడమే అని అన్నారు. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసేందుకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటా కింద కేటాయించిన 382 ఉద్యోగాలను ఎవరికి ఇచ్చారో పూర్తి వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని మార్గాని భరత్ నిలదీశారు. జూడో అసోసియేషన్ ఛైర్మన్‌గా ఉన్న లోకేశ్ తోడల్లుడు శ్రీభరత్ పైనా ఆరోపణలు చేస్తూ... పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ అక్రమాలు జరిగాయని విమర్శించారు. అసెంబ్లీని, ప్రజలను పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టించిన లోకేశ్ కి జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. "లోకేశ్ ఎమ్మెల్యే కాకముందే నేను ఎంపీగా గెలిచాను. డీఎస్సీ అక్రమాలపై లోకేశ్ తో ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం. కరకట్ట నివాసమైనా, హైదరాబాద్ ఇల్లయినా తేదీ, సమయం ఆయనే ప్రకటించాలి" అని బహిరంగ సవాల్ విసిరారు.

# రెండో రోజూ నష్టాల బాటలో మార్కెట్లు



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు పెరగడం, భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ జూన్ మధ్య నుంచి చూస్తే కనిష్ఠ స్థాయికి చేరాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాల షేర్లలో అమ్మకాలు మార్కెట్లపై మరింత ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ 555.23 పాయింట్లు పతనమై 75,577.58 వద్ద ముగిసింది. నిఫ్టీ 144.05 పాయింట్లు కోల్పోయి 23,635.10 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 0.73 శాతం, నిఫ్టీ 0.61 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రైవేట్ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు ఎక్కువగా పడిపోయాయి. మరోవైపు ఫార్మా, హెల్త్‌కేర్ రంగాలు కొంత మద్దతు ఇచ్చాయి. అయితే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మాత్రం స్వల్ప లాభాలతో ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.21 శాతం, స్మాల్‌క్యాప్ 0.17 శాతం చొప్పున పెరిగాయి. చమురు ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే మార్కెట్‌లో ఒడుదొడుకులు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత ఐదు, ఆరు నెలల్లో మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లు భారీగా రాణించడంతో ఇకపై వాటి జోరు కొనసాగడం కష్టమేనని అభిప్రాయపడుతున్నారు. పెద్ద కంపెనీల షేర్లు, ఈక్విటీ ఆధారితేతర ఈటీఎఫ్‌ల వైపు దృష్టి పెట్టడం సురక్షితమని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే రూపాయి విలువ కూడా బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 0.29 శాతం క్షీణించి 94.81 వద్ద ట్రేడైంది. డాలర్ 98.95 సమీపంలో ఉండగా.. బ్రెంట్ క్రూడ్ ధర 97 డాలర్ల వద్ద కొనసాగింది.

# నగరంలో మరో భారీ ఫ్లైఓవర్..

- బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలి మధ్య నిర్మాణం!
- బిడ్లు స్వీకరిస్తున్నట్లు తెలిపిన అధికారులు



హైదరాబాద్,సెప్టెంబర్8 హైదరాబాద్ నగరంలో కీలక ప్రాంతమైన ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు హెచ్ఎండీఏ ఒక కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మించబోతోంది. ఈ కొత్త కారిడార్‌ను బంజారాహిల్స్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు నిర్మించనున్నారు. తాజాగా ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం హెచ్ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది. అర్హులైన కాంట్రాక్టర్లు ఈ నెల 22 లోపు బిడ్లు దాఖలు చేయాలని పేర్కొంది. టెండర్లు ఖరారయ్యాక నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ కొత్త కారిడార్‌ను బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి గచ్చిబౌలిలోని శిల్పా లేఅవుట్ వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి హెచ్ఎండీఏ దాదాపు రూ. 1,656 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ కారిడార్ నిర్మాణాన్ని మొత్తం రెండు దశల్లో పూర్తి చేసేలా అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. మొదటి దశలో ఫిలింనగర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు 5 కి.మీ మేర నిర్మాణం చేపట్టనున్నారు. ఇక రెండో దశలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి హకీంపేట్ కుంట వరకు 4 కి.మీ కారిడార్‌ను నిర్మించనున్నారు. ఈ కారిడార్ నిర్మాణం పూర్తయ్యాక రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దీనిపై దాదాపు ఆరు ర్యాంప్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఫిలింనగర్ రోడ్డు నం. 82 వద్ద, నార్నే రోడ్, జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 52, ఐటీసీ కోహినూర్ రోడ్, టీ-హబ్ జంక్షన్, మైండ్‌స్పేస్ వద్ద ఈ ర్యాంప్‌లను నిర్మించనున్నారు. అంతేకాదు, రాబోయే రోజుల్లో ఈ రూట్‌లో మెట్రో రైలు విస్తరణ జరిగినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కారిడార్‌ను డిజైన్ చేశారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీ చెక్‌పోస్టు, ఫిలింనగర్ మీదుగా వెళ్లే వారికి భారీ ఊరట లభించనుంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. అలాగే నగర నడిబొడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్‌కు చేరుకోవడం మరింత సులభతరం కానుంది.

## వైసీపీకి రాజీనామా చేసిన బొత్స మేనల్లుడు

అమరావతి,సెప్టెంబర్8 వైసీపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్ కు పంపించారు. ఈ పరిణామం ఉత్తరాంధ్ర వైసీపీ శ్రేణులకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. మజ్జి శ్రీనివాసరావు తన రాజీనామా లేఖలో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తాను నిర్వహిస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి కూడా వైదొలగుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బొత్స కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా, జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించే చిన్న శ్రీను అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్-2026

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్8

తెలంగాణ విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2026'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, సెట్విన్ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డిలతో కలిసి సచివాలయంలో ఈ ఛాలెంజ్ అధికారిక పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... షార్ట్ ఫిలింలు, బతుకమ్మ పాటలు, సృజనాత్మక వీడియోల ద్వారా తమ ప్రతిభను చాటుకోవాలనుకునే యువ ఫిలిం మేకర్లకు ఈ ఛాలెంజ్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు

. బతుకమ్మ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, సంప్రదాయాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రతిబింబిం చేలా షార్ట్ ఫిలింలను రూపొందించవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో యువ దర్శకులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.

## తిరునల్వేలి గ్యాంగ్‌రేప్ కేసులో దోషికి ఉరిశిక్ష

తిరునల్వేలి,సెప్టెంబర్8 మైనర్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో తమిళనాడులోని తిరునల్వేలి పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఒక దోషికి మరణశిక్ష విధిస్తూ, మరో ఇద్దరికి కఠిన కారాగార శిక్షలను ఖరారు చేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2022లో తిరునల్వేలికి చెందిన 16 ఏళ్ల బాలికకు ఓ ప్రార్థనా స్థలంలో విలాతికుళానికి చెందిన పెయింటర్ మునీశ్వరన్ (25) పరిచయమయ్యాడు. ఫోన్ నంబర్లు మార్చుకున్నాక వారిద్దరూ సుమారు రెండు వారాల పాటు మాట్లాడుకున్నారు. ఆ తర్వాత, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికిన మునీశ్వరన్, సదరు బాలికను తన ద్విచక్ర వాహనంపై మీనాక్షిపురంలోని తన సోదరి నివాసానికి తీసుకెళ్లి, అక్కడ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం మునీశ్వరన్ తన స్నేహితులైన చిన్నకుట్టి (28), మురుగేశన్ (23)లను అక్కడికి పిలిపించాడు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, వారు కూడా బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టారు. ఈ దారుణం గురించి బాధితురాలు తన తల్లిదండ్రులకు తెలపడంతో, వారు పాళయంకోట్టై మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.

# శామంతుల శ్రీనివాస్‌కు ఉత్తమ పద్మశాలి సేవా పురస్కారం

- ఘనంగా 'నేతన్న టీవీ బిగ్గెస్ట్ అవార్డ్స్--2026'
- పద్మశాలీలు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి: శామంతుల శ్రీనివాస్



హనుమకొండ, సెప్టెంబర్ 8
నేతన్న టీవీ ఛానల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని ఎస్‌వీఎస్ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'నేతన్న టీవీ బిగ్గెస్ట్ అవార్డ్స్--2026' పురస్కారాల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నేతన్న టీవీ అధినేత పులికంటి రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పద్మశాలి తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది శామంతుల శ్రీనివాస్‌కు 'ఉత్తమ పద్మశాలి సేవా పురస్కారం' ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అవార్డు అందుకున్న అనంతరం శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార, వృత్తి రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పద్మశాలీలు తమ ప్రతిభను చాటుకుంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సామాజికవర్గానికి చెందిన చేనేత రంగ ప్రముఖులు, ప్రతిభావంతులు, జర్నలిస్టులు, వివిధ వృత్తి నిపుణులు, వైద్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో న్యూ బెలినో ఘన ప్రారంభం



అభ్యుదయం – కూకట్‌పల్లి (సెప్టెంబర్ 08): : కూకట్‌పల్లి ఏఎస్ రాజునగర్‌లోని ఆదర్శ్ ఆటోమోటివ్స్‌లో మారుతి సుజుకి న్యూ బెలినో కారును ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, న్యూ బెలినోకు ప్రీ బుకింగ్ ప్రారంభమైనప్పటి నుంచే వినియోగదారుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. కొత్త బెలినోలో మరింత భద్రతా ప్రమాణాలతో పాటు ఆధునిక సాంకేతిక ఫీచర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.
దేశవ్యాప్తంగా బెలినోకు ఇప్పటికే 18 లక్షలకుపైగా సంతృప్తి చెందిన కస్టమర్లు ఉన్నారని, వారి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ కొత్త మోడల్‌ను రూపొందించామని పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు, అత్యాధునిక ఫీచర్లతో న్యూ బెలినోను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఈ కొత్త మోడల్‌కు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తుందని, వినియోగదారుల అంచనాలను అందుకుంటుందని ఆదర్శ్ ఆటోమోటివ్స్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహాముత్తారం పీహెచ్‌సీకి మరో వైద్యుడిని వెంటనే నియమించాలి

- రోజుకు 150 మందికి పైగా రోగులు.. ఒక్క వైద్యురాలితో వైద్యం ఎలా సాధ్యం?
- గంటల తరబడి నిరీక్షణతో రోగుల అవస్థలు -- వైద్య సేవలపై తీవ్ర ప్రభావం
- కుల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్



మహాముత్తారం సెప్టెంబర్ 08
మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కి మరో వైద్యుడిని వెంటనే నియమించాలని కుల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మహాముత్తారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రతిరోజూ సుమారు 150 మందికి పైగా రోగులు చికిత్స కోసం పీహెచ్‌సీకి వస్తున్నారని తెలిపారు.
ప్రస్తుతం ఆసుపత్రిలో ఒక్క వైద్యురాలు మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతో రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు అందడం లేదని పీక కిరణ్ అన్నారు. రోగులు గంటల తరబడి క్యూలో వేచి ఉండాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ఒక్క వైద్యురాలిపైనే అధిక సంఖ్యలో రోగులను పరీక్షించాల్సిన భారం పడటంతో ప్రతి రోగికి అవసరమైన సమయం కేటాయించడం కూడా కష్టంగా మారుతోందన్నారు. వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ, మందుల సూచనలు, ఫాలోఅప్ వంటి సేవలపై పని ఒత్తిడి పెరుగుతోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు సైతం సకాలంలో వైద్యం అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
దూర ప్రాంత గ్రామాల నుంచి ఉదయాన్నే బయలుదేరి పీహెచ్‌సీకి వచ్చే రోగులు వైద్యుడి కోసం ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోందని అన్నారు. రోజువారీ కూలీ పనులకు వెళ్లే పేద కుటుంబాలు ఆసుపత్రిలో ఎక్కువ సమయం గడపాల్సి రావడంతో ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మహాముత్తారం మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఈ పీహెచ్‌సీ ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని పీక కిరణ్ తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందడం భారంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బందిని పెంచాలని, ముఖ్యంగా మహాముత్తారం పీహెచ్‌సీకి మరో వైద్యుడిని తక్షణమే కేటాయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.
"ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు. రోజుకు 150 మందికి పైగా రోగులు వస్తున్న పీహెచ్‌సీలో ఒక్క వైద్యురాలితో వైద్య సేవలు కొనసాగించడం సాధ్యం కాదు. వెంటనే మరో వైద్యుడిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి" అని పీక కిరణ్ అన్నారు.
ఈ సమావేశంలో జేఏసీ జిల్లా కోకన్వీనర్ రామగిరి రాజు, మండల కన్వీనర్ లింగమళ్ల సడవలిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వ్యాఖ్యలతో భగ్గుమన్న కాంగ్రెస్.. దిష్టిబొమ్మ దహనం



నంగునూర్ సెప్టెంబర్ 08
అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండలంలోని రాంపూర్ ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాతా మధుసూదన్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌పై బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పదవులకు, వాటిలో ఉన్న వ్యక్తులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికకు సంబంధించిన అంశాల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని, హుందాగా వ్యవ హరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి స్పీకర్‌పై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోల్. రాజ్ బహుదూర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ రంగు అశోక్, ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ఏఎంసి డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, తిప్పని రాజేశ్వర్, జీవన్ నాయక్,ప్రభాకర్,చేర్యాల కృష్ణా, పాక్స్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, కాటం. కనకయ్య, వల్లద్రి రవీందర్ రెడ్డి పదిరే శ్యామ్ రెడ్డి,పిల్లి మహేష్, బర్రె సంతోష్ రెడ్డి,బోజు రాములు, గడ్డం కరుణాకర్ రెడ్డి,నాయిని సంపత్ రెడ్డి, మాదే మహేష్ జిన్నా సంపత్ రెడ్డి నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు.. 420 హామీలు అమలు చేయాలి

## అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం.. బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8
కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనల మేరకు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు.
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం

అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వచ్చిన ప్రజాప్రతినిధులపై నిర్బంధాలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు.
ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అన్నారు.

కేసీఆర్‌పై వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, వేముల వీరేశం చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సంబంధిత ఎమ్మెల్యేలపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు
ఈ మేరకు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన.. నాయకుల అరెస్ట్

అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. "ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. 420 హామీలు నెరవేర్చాలి", "కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
చింతా సాయినాథ్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాలను అణచివేయలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.
ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నించినందుకు అరెస్టులు



చేయడం కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, హకీమ్, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, నాగరాజు గౌడ్, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామితో పాటు పెద్ద ఎత్తున యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూమర్లకు చెక్ పెట్టిన రాహుల్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 మినీ వేలానికి ముందు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భవితవ్యంపై నెలకొన్న ఎండ్ కార్డు పడింది. గత 2026 సీజన్ ముగిసిన నాటి నుంచి ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్ల ట్రేడింగ్ గురించి పలు రకాల ప్రచారాలు జరిగాయి. ఇప్పటికే రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరగా, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వెళ్లే భారీ ట్రేడ్ అధికారికంగా స్పష్టమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాహుల్ కూడా వేరే ఫ్రాంచైజీలోకి వెళ్తాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే రాబోయే సీజన్‌లో తాను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫునే బరిలోకి దిగుతానని రాహుల్ స్వయంగా తేల్చిచెప్పాడు. ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ సోషల్ మీడియా వేదికగా రాహుల్‌ను ప్రశంసిస్తూ పెట్టిన పోస్ట్‌తో ఈ చర్చలకు తెరపడింది. రాహుల్‌ను అత్యుత్తమ క్లచ్ ప్లేయర్‌గా అభివర్ణించిన జిందాల్, ఫ్రాంచైజీతో ఇంకా సాధించాల్సింది చాలా ఉందని రాసుకొచ్చాడు. "కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు నిజమైన ఆస్తి. జట్టు ప్రయోజనాలను ఎల్లప్పుడూ ముందుంచే వ్యక్తి. రాబోయే సీజన్‌లో ఢిల్లీని గర్వపడేలా చేయడానికి కలిసి శ్రమిస్తాం" అని జిందాల్ పేర్కొన్నాడు. దీనికి రాహుల్ స్పందిస్తూ "థ్యాంక్స్, వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని బదులిచ్చాడు. దీంతో అతడు ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీలోనే కొనసాగుతాడన్న విషయం అధికారికంగా రూఢీ అయింది. 2025 సీజన్‌లో రూ. 14 కోట్లకు ఢిల్లీలో చేరిన రాహుల్, తొలి ఏడాది 539 రన్స్, 2026 సీజన్‌లో 593 రన్స్ చేసి అద్భుత ఫామ్ కనబరిచాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ వ్యవహారంలో కీలక మలుపు తిరిగింది. సరైన డీల్ కుదరకపోవడంతో హార్దిక్ మరో ఏడాది పాటు ముంబై ఇండియన్స్ జట్టులోనే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఇండియాతో చారిత్రాత్మక పోరుకు జపాన్ జట్టు ప్రకటన



ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్, ఐసీసీ నంబర్ వన్ ర్యాంకర్ అయిన టీమ్ ఇండియాతో సెప్టెంబర్ 22న టోచిగిలోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే చారిత్రాత్మక టీ20 సమరానికి జపాన్ క్రికెట్ బోర్డు.. తమ జట్టును అధికారికంగా అనౌన్స్ చేసింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నివేదిక ప్రకారం, ఈ మ్యాచ్ ముగిసిన రెండు రోజులకే నగోయాలో ఆరంభమయ్యే స్వదేశీ ఆసియా క్రీడల కోసం ఎంపిక చేసిన స్క్వాడ్‌నే ఈ మ్యాచ్ బరిలోకి దించుతున్నారు. జపాన్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడు కెండల్ కడోవాకి-ఫ్లెమింగ్ ఈ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. అతడితో పాటు 50కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞులైన ఇబ్రహీం తకాహాషి, డెక్లాన్ సుజుకి-మెక్‌కాంబ్ జట్టులో కీలకం కానున్నారు. ఆసియా క్రీడల నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఈ జట్టును సెలెక్ట్ చేయడంతో, ఐసీసీ అర్హత ఉన్నప్పటికీ గేమ్స్ నిబంధనల పరిధిలోకి రాని కొంతమంది ఆటగాళ్లను తప్పించాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ పరిణామం దేశవాళీ క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన యువ స్పిన్ ఆల్‌రౌండర్ జేక్ కుసుడ-నైర్న్‌కు మార్గం సుగమం చేసింది. 2013లో మొదటిసారి జపాన్‌కు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ ఆటగాడు సుయోషి తకాడా మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. స్కూల్ క్రికెట్ బుకాట్సు ప్రోగ్రామ్‌ల ద్వారా వెలుగులోకి వచ్చిన వతారు మియాచి, మకోటో తానియామాలు ఈ లైనప్‌లో చోటు దక్కించుకున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం షేన్ వార్న్ బౌలింగ్ వీడియోలు చూస్తూ లెగ్ స్పిన్ నేర్చుకున్న తానియామా, తన ఆరాధ్య క్రికెటర్ జెర్సీ నంబర్ 23 ధరించి ఆడనున్నారు. ఈ అరుదైన మ్యాచ్ భారత్, జపాన్ దేశాల ద్వైపాక్షిక సంబంధాల 75 సంవత్సరాల వేడుకల్లో భాగంగా 'స్పోర్ట్ 75' పేరుతో నిర్వహిస్తున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయ్ తకైచిల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఇరు దేశాల ప్రజల మధ్య క్రీడా సంబంధాలను విస్తరించడానికి ఈ వేదిక ఉపయోగపడనుంది. భారత్‌తో పోరుకు ముందు జపాన్ సెప్టెంబర్ 19, 20 తేదీల్లో హాంకాంగ్‌తో రెండు టీ20లలో అమీతుమీ తేల్చుకోనుంది. ఆ తర్వాత ఆసియా క్రీడల్లో భాగంగా సెప్టెంబర్ 24న అఫ్ఘానిస్తాన్, 26న నేపాల్‌తో తలపడనుంది. మరోవైపు టీమ్ ఇండియా ఈ చారిత్రక పోరు కోసం శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివం దూబే, తిలక్ వర్మ హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వైభవ్ సూర్యవంశీలతో కూడిన దుర్భేధ్యమైన జట్టును ప్రకటించింది.

# పట్టుబిగించిన ఈస్ట్ జోన్..



దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ పట్టుబిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో సత్తా చాటి కొండంత స్కోర్ చేసిన ఈస్ట్ జోన్.. ఆ తర్వాత బౌలింగ్‌తో సౌత్ జోన్ పని పట్టింది. దాంతో చెన్నై వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈస్ట్ జోన్ బౌలర్లు మహమ్మద్ షమీ(2/17), ముఖేష్ కుమార్(2/36) నిప్పులు చెరగడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేసింది. క్రీజులో తిలక్ వర్మ(133 బంతుల్లో 5 ఫోర్లతో 56 బ్యాటింగ్), సీవీ మిలింద్(2 బ్యాటింగ్) ఉన్నారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో షమీ, ముఖేష్ కుమార్‌తో పాటు ఖురైషి, శిఖర్ మోహన్ తలో వికెట్ తీసారు. సౌత్ జోన్ ఇంకా 466 పరుగుల వెనుకంజలో ఉంది. ఈస్ట్ జోన్ నిర్దేశించిన 708 పరుగుల భారీ స్కోర్‌ను అధిగమించేందుకు మూడో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై సౌత్ జోన్ బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. ఓపెనర్ రికీ భుయ్(1) ఆరంభంలోనే వెనుదిరగ్గా.. నారయణ్ జగదీషన్, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ దిశగా సాగిన నారయణ్ జగదీషన్(32)ను శిఖర్ మోహన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మరోవైపు షేక్ రషీద్‌తో కలిసి పడిక్కల్ 65 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో సౌత్ జోన్ 115/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే షేక్ రషీద్(27)ను మహమ్మద్ షమీ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన పడిక్కల్‌ను ముఖేష్ కుమార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.

దాంతో 3 పరుగుల వ్యవధిలోనే సౌత్ జోన్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో తిలక్ వర్మ, రవిచంద్రన్ స్మరణ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని షమీ విడదీసాడు. రవిచంద్రన్(23) కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. అనంతరం శ్రేయస్ గోపాల్ క్రీజులోకి రాగా.. తిలక్ వర్మ ఆచితూచి ఆడటంతో సౌత్ జోన్ 176/5 టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో సమయోచితంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో తిలక్ వర్మ 123 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆచితూచి ఆడిన శ్రేయస్ గోపాల్‌ను ఖురైషి ఔట్ చేసి ఆరో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. చామ మిలింద్‌తో కలిసి తిలక్ వర్మ ఒంటరి పోరాటం చేశాడు. అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మరో వికెట్ పోకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

# భారత్ ను చూసి నేర్చుకోండి

**ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ సూచన**





పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై ఆ దేశ మాజీ టెస్టు కెప్టెన్ మిస్బా ఉల్ హక్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న జట్టు నుంచి ఏడుమంది ప్లేయర్లు, ఇద్దరు కోచ్‌లను ఆకస్మికంగా స్వదేశానికి రప్పించాలన్న బోర్డు నిర్ణయాన్ని తప్పుపట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలోనే ఆయన సెలెక్టర్ పదవికి సైతం రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సెలెక్షన్ కమిటీ సభ్యులందరికీ పీసీబీ షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై మిస్బా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితులలో కూడా హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను బాధ్యతల నుంచి తప్పించడం సరికాదని అన్నారు. ఓటమి ఎదురైన ప్రతిసారీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దకుండా తాత్కాలిక మార్పులకే బోర్డు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. విదేశాల నుంచి వచ్చే కోచ్‌లకు బోర్డు అపరిమితమైన అధికారాలను ఇస్తోందని, ఒకవేళ జట్టు విఫలమైనా వారిపై ఎలాంటి బాధ్యతను మోపట్లేదని మండిపడ్డారు. అదే సమయంలో సొంత కోచ్‌లకు మాత్రం కనీస మద్దతు ఇవ్వట్లేదని, ప్రతి చిన్న దానికి వారిని బోనులో నిలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను విదేశీ కోచ్‌ల నియామకాన్ని తప్పుబట్టట్లేదని, విదేశీ కోచ్‌ల పట్ల కొంత సాఫ్ట్ కార్నర్ ఉంటోందని వ్యాఖ్యానించారు. అదే స్థానిక కోచ్‌ల విషయానికి వస్తే ప్రతి ఒక్కరూ వారిని విమర్శించడమే పనిగా పెట్టుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా భారత క్రికెట్ బోర్డు అనుసరిస్తోన్న విధానాలను మిస్బా ఉదహరించారు. భారత జట్టు ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో కొనసాగడం వెనుక దశాబ్దాల కఠోర శ్రమ ఉందని అన్నారు. 1990ల నుంచి భారత్ తమ క్రికెట్ నిర్మాణంపై దృష్టి పెడుతూ వచ్చిందని, దాని ఫలితాల వల్లే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్లు పుట్టుకొచ్చారని గుర్తుచేశారు. పాకిస్తాన్ క్రికెట్‌లో ప్రస్తుతం యువ ఆటగాళ్లకు టెస్ట్ క్రికెట్ ఆడే అవకాశం చాలా తక్కువగా లభిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేటి తరం ఆటగాళ్లు ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్‌కే ప్రాధాన్యత ఇస్తోన్నారని, దీనివల్ల టెస్ట్ ఫార్మట్ లో రాణించే నైపుణ్యాలు కొరవడుతున్నాయని విశ్లేషించారు. ఒత్తిడిని తట్టుకోలేకపోవడానికి ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడకపోవడమే కారణమని చెప్పారు. పాకిస్తాన్ క్రికెట్ పూర్వవైభవాన్ని సంతరించుకోవాలంటే పీసీబీ తన విధానాలను మార్చుకోవాల్సి ఉంటుందని మిస్బా సూచించారు. ఆకస్మిక మార్పులతో ఆటగాళ్లలో భయాందోళనలు పెరుగుతాయే ఒరిగేదేమీ ఉండదని, యువ ఆటగాళ్లకు ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడేలా ప్రోత్సహించాలని చెప్పారు.

## సంపాదకీయం

# పెరుగుతున్న సైబర్ మోసాలు

నేటి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎదో ఒకచోట ఎదో ఒక రకంగా వినియోగదారులు, ప్రజలు సైబర్ దాడులకు గుర్తై మోసపోతూనే ఉన్నారు. తాజాగా.. మెటా సంస్థకు చెందిన ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు మోసగాళ్లు ఇతరుల పోస్టులపై కావాలనే తప్పుడు కాపీరైట్ ఫిర్యాదులు చేస్తున్నారు. ఆ తర్వాత వాటిని వెనక్కి తీసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తున్నారు. పదేపదే ఇలాంటి ఫిర్యాదులు వస్తే తమ ఖాతాలు శాశ్వతంగా బ్లాక్ అవుతాయనే భయంతో యూజర్లు వాళ్లు అడిగినంత ఇచ్చుకుంటున్నారు. 15 లక్షల మంది ఫాలోవర్లు ఉన్న ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్, తన ఖాతాను కాపాడుకోవడానికి ఒక మోసగాడికి 50 డాలర్లు (రూ. 4700) చెల్లించినట్లు బీబీసీకి తెలిపారు. మెటా అప్పీల్ ప్రక్రియకు వారాల సమయం పడుతుందని, ఆ ప్రాసెస్‌లో వెళ్తే తనకు గతంలో వేల రూపాయల ఆదాయం పోయిందని ఆయన అన్నారు. "ఈ పరిస్థితి బాధితులకు ఎంత ఇబ్బందిగా ఉంటుందో మాకు అర్థమవుతోంది, ఇలాంటివి జరగకుండా నిరోధించేలానే మా వ్యవస్థలను తీర్చిదిద్దాం" అని మెటా ప్రతినిధి వివరించారు. "మా విచారణ తర్వాత, సదరు కంటెంట్‌ను మళ్లీ యథాస్థితికి తెచ్చాం. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఖాతాలకు అదనపు భద్రతను కూడా కల్పించాం" అని తెలిపారు. కానీ, ఏది నిజమైన ఫిర్యాదో, ఏది నకిలీదో గుర్తించడంలో మెటా పనితీరు పేలవంగా ఉందని క్రియేటర్లు అంటున్నారు. నెలవారీ ఫీజు చెల్లించే క్రియేటర్ల అప్పీళ్లకు తప్ప, సాధారణ యూజర్ల ఫిర్యాదులకు సంస్థ త్వరగా స్పందించడం లేదని వారు బీబీసీతో చెప్పారు. 'లాస్ట్ ఇన్ టైమ్ హిస్టరీ' అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ పాత చారిత్రక చిత్రాలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. దీనికి 15 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. దీనిని నడిపే ఓలి ( పూర్తి పేరు చెప్పడానికి ఇష్టపడలేదు), తాను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న చిత్రాలను లేదా హక్కుదారుల అనుమతి ఉన్నవాటినే పోస్ట్ చేస్తున్నట్లు బీబీసీకి చెప్పారు. అయినా సరే, ఈ ఏడాదిలో అతనికి ఇప్పటివరకు డజన్ల కొద్దీ "స్పష్టంగా నకిలీ" కాపీరైట్ ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు వచ్చిన వెంటనే మెటా వాటి వాస్తవాన్ని చెక్ చేయదు. కాబట్టి ఎవరి ఖాతాపైనైనా ఇలా వరుసగా ఫిర్యాదులు వస్తే వాళ్ల అకౌంట్ తాత్కాలికంగా ఆగిపోతుంది. ఒకే ఈమెయిల్ ఐడీ నుంచి ఒకేసారి తన పలు పోస్టులపై కాపీరైట్ స్ట్రైక్స్ వస్తున్నాయని ఓలి చెప్పారు. ఆ తర్వాత ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తి, టెలిగ్రామ్ లాంటి ప్రైవేట్ మెసేజింగ్ యాప్‌లోకి రమ్మని మెసేజ్ చేస్తాడు. "వాళ్లు కొంత డబ్బు డిమాండ్ చేస్తారు" అని ఓలి తెలిపారు. ఆ ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలంటే సాధారణంగా కొన్ని వందల డాలర్లు అడుగుతారని చెప్పారు. డబ్బు అడగడం లేదా భవిష్యత్తులో మరిన్ని కాపీరైట్ ఫిర్యాదులు చేస్తామని బెదిరించడం లాంటి మెసేజ్‌లను బీబీసీ కూడా పరిశీలించింది. ఇన్‌స్టాగ్రామ్ తాత్కాలికంగా ఆపేసిన తన అకౌంట్‌ను తిరిగి తెచ్చుకోవడానికి ఓలి చివరికి ఒక మోసగాడికి క్రిప్టోకరెన్సీ రూపంలో 50 డాలర్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఇలా డబ్బులు ఇస్తే నేరగాళ్లను ప్రోత్సహించినట్లే అవుతుందని, కాబట్టి డబ్బులు ఇవ్వొద్దని పోలీసులు బాధితులకు సూచిస్తున్నారు. మెటాను సంప్రదించి ఖాతాను వెనక్కి తెచ్చుకోవాలంటే వారాల కొద్దీ సమయం పడుతుంది కాబట్టి, వేగంగా పనైపోతుందనే ఉద్దేశంతోనే తాను "చివరి ప్రయత్నంగా" డబ్బు కట్టానని ఓలి అన్నారు. కానీ డబ్బు ఇచ్చిన వెంటనే మళ్లీ అతనికి కాపీరైట్ స్ట్రైక్స్ పడ్డాయి. "అదే అత్యంత బాధాకరమైన విషయం" అన్నారు ఓలి. "మనల్ని అంతలా టార్చర్ చేసినవాళ్లకే డబ్బులు సమర్పించుకోవడం, ఆ వెంటనే మళ్లీ వాళ్లు అదే పని చేయడం మనకు ఎంతో నరకంగా అనిపిస్తుంది" అన్నారు. కాపీరైట్ దావాలు ఎక్కువగా రావడంతో ఓలి ఖాతాకు మానిటైజేషన్ ఆగిపోయింది. అంటే, అతని పోస్టులు ఎంత వైరల్ అయినా ఇన్‌స్టాగ్రామ్ నుంచి అతనికి నయాపైసా రాదు. "ఇది వేధింపులా కాదా అని తెలుసుకోవడానికి లేదా అసలు ఏం జరుగుతుందో కనిపెట్టడానికి (మెటా నుంచి) వ్యవస్థలో కనీస విచారణ కూడా జరగడం లేదు" అని ఓలి అన్నారు.

చాలా మంది ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు కూడా ఇలాంటి అనుభవాలనే పంచుకున్నారు. "క్రియేటర్ల కోసమే తాము ఉన్నామని మెటా పైకి చెబుతున్నప్పటికీ, ఈ ప్రాసెస్‌లో వాళ్లు కనీస సాయం కూడా చేయలేదు. పైగా కస్టమర్ సపోర్ట్ కోసం డబ్బులు కట్టమంటారు" అని 'మోర్బిడ్ క్యూరియాసిటీ' పేజీని రన్ చేస్తున్న అభిన్ టామ్ సెబాస్టియన్ అన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'బ్లూ టిక్' (వెరిఫైడ్) కావడానికి మెటా నెలవారీ ఫీజు వసూలు చేస్తుంది, దీనివల్ల లైవ్ చాట్ ద్వారా 24 గంటలూ కస్టమర్ సపోర్ట్ దొరుకుతుంది. "నాకు రావాల్సిన అత్యంత కీలకమైన బ్రాండ్ కాంట్రాక్ట్‌లు వేరే క్రియేటర్ చేతికి వెళ్లిపోవడంతో నేను కోలుకోలేని దెబ్బ తిన్నాను.

ఇలాంటివి మళ్లీ జరగవని చెప్పి మెటా నుంచి నాకు ఎలాంటి భరోసా గానీ సపోర్ట్ గానీ దొరకలేదు" అని సెబాస్టియన్ అన్నారు. కాగా, అసలైన కాపీరైట్ హక్కుదారులు లేదా వాళ్లు నియమించుకున్న ప్రతినిధులు మాత్రమే కాపీరైట్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయగలరని ఇన్‌స్టాగ్రామ్ చెబుతోంది. బాధితులు నేరుగా ఆ హక్కుదారులనే సంప్రదించాలని సూచిస్తోంది. ఎదైనమైనా ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రత్యేక ప్రాంతాలుగా అరుణాచల్, అక్సాయ్‌చిన్

### అక్సాయ్‌చిన్‌కు పశ్చిమాన భారత్, తూర్పున చైనా- ఐక్యరాజ్యసమితి కొత్త మ్యాప్‌లో ప్రత్యక్షం..!?



న్యూఢిల్లీ,సెప్టెంబర్8 ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన కొత్త ప్రపంచ పటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 'కరెక్ట్ ది మ్యాప్' తీర్మానానికి భారత్ మద్దతు తెలిపిన నేపథ్యంలో వెలువడిన ఈ మ్యాప్‌లో అరుణాచల్‌ప్రదేశ్, అక్సాయ్‌చిన్‌లను భారత్, చైనా వాదిస్తున్న సరిహద్దుల మధ్య ప్రత్యేక ప్రాంతాలుగా చూపించారు. అక్సాయ్‌చిన్‌ను లడఖ్‌లో భాగంగా భారత్ పేర్కొంటున్న విషయం తెలిసిందే. ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానంపై చర్చలు జరుగుతున్న సమయంలో జులై 1న ఈ మ్యాప్‌ను తొలిసారి విడుదల చేశారు. ఇందులో అరుణాచల్‌ప్రదేశ్‌కు నాగాలాండ్‌తో ఉన్న సరిహద్దును తొలగించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా చూపిస్తూ.. పశ్చిమాన అసోం, ఉత్తరాన చైనా సరిహద్దుగా ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. అదే విధంగా అక్సాయ్‌చిన్‌ను కూడా ప్రత్యేక ప్రాంతంగా చూపించారు. దాని పశ్చిమ వైపు భారత్, తూర్పు వైపు చైనా సరిహద్దులు ఉన్నట్లు మ్యాప్‌లో పేర్కొన్నారు. ఈ మార్పులు ఎందుకు చేశారన్న దానిపై ఐరాస ఎలాంటి వివరణ ఇవ్వలేదు. జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉన్న నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)ని కూడా మ్యాప్‌లో చుక్కల రేఖతో చూపించారు. దీనిపై మ్యాప్ కింది భాగంలో ఐరాస వివరణ ఇచ్చింది. భారత్, పాకిస్థాన్ అంగీకరించిన జమ్మూ కశ్మీర్ ఎల్ఓసీని ఈ చుక్కల రేఖ సుమారుగా సూచిస్తుందని పేర్కొంది. జమ్మూ కశ్మీర్ తుది స్థితిపై సంబంధిత పక్షాల మధ్య ఇంకా అంగీకారం కుదరలేదని తెలిపింది. ప్రపంచంలోని ప్రాంతాలను పటాల్లో మరింత కచ్చితంగా, సమానత్వంతో చూపించాలంటూ ఆఫ్రికన్ యూనియన్ మద్దతుతో తీసుకొచ్చిన 'కరెక్ట్ ది మ్యాప్' తీర్మానాన్ని ఐరాస సర్వసభ్య సమావేశం గత వారం ఆమోదించింది. ముఖ్యంగా ఆఫ్రికా ప్రాంతాల భౌగోళిక చిత్రణను మరింత సమానంగా చూపించడమే దీని లక్ష్యం. ఈ తీర్మానం చట్టబద్ధంగా అమలు చేయాల్సినది కాదు. అయితే ప్రపంచవ్యాప్తంగా బహుళపక్ష సంస్థలు ఉపయోగించే ప్రామాణిక ప్రపంచ పటాల్లో దీనికి అనుగుణంగా మార్పులు చేసే అవకాశం ఉంది. ఆఫ్రికన్ గ్రూప్ తరపున టోగో ఈ తీర్మానాన్ని ముందుకు తీసుకెళ్లింది. భారత్ దీనికి మద్దతు తెలిపింది. సమాన విస్తీర్ణాన్ని ప్రతిబింబించే పటాల రూపకల్పన అనే మౌలిక సూత్రానికి మద్దతుగా తాము ఓటు వేసినట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఏదైనా నిర్దిష్ట పటం, మ్యాప్ ప్రొజెక్షన్ లేదా దేశాల సరిహద్దుల చిత్రణకు ఈ తీర్మానం ఆమోదం కాదని స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు సహా భారత సార్వభౌమ భూభాగాన్ని అధికారిక భారత పటం ప్రకారమే చూపించాలని పేర్కొంది. తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణను అంగీకరించబోమని తెలిపింది.

# స్కూల్ బస్సులో అకస్మాత్తుగా మంటలు

### విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

హైదరాబాద్,సెప్టెంబర్8: తెల్లాపూర్‌లోని మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సులోకి విద్యార్థులు ఎక్కుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవ డంతో తీవ్ర కలకలం రేగింది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే పిల్లలను బస్సుకు దూరంగా తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. ఒకటో తరగతి విద్యార్థులు బస్సు ఎక్కుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం. క్షణాల్లోనే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పరిస్థితిని గమనించిన సిబ్బంది వెంటనే స్పందించి విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తప్పించుకున్నారు. అయితే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ బస్సుల నిర్వహణ, ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలపై పాఠశాల యాజమాన్యం మరింత శ్రద్ధ పెట్టాలని కోరుతున్నారు. బస్సు సరైన కండిషన్‌లో లేకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గతంలోనూ ఇదే పాఠశాలకు చెందిన మరో బస్సు మంటల్లో దగ్ధమైన ఘటన జరిగిందని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలోని అన్ని బస్సుల ఫిట్‌నెస్, నిర్వహణపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మంటలు చెలరేగిన సమయంలో బస్సులో విద్యార్థులు ఉండి ఉంటే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ పిల్లలను వెంటనే బస్సు నుంచి దూరంగా తరలించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. స్కూల్ బస్సుల్లో అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన భద్రతా పరికరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, అత్యవసర ద్వారాలు తదితర ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే అంశంపైనా ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఘటనకు అసలు కారణం ఏమిటి? బస్సు ఫిట్‌నెస్ సక్రమంగా ఉందా?

గతంలోనూ ఇలాంటి ఘటన జరిగిందన్న తల్లిదండ్రుల ఆరోపణల్లో వాస్తవం ఎంత? అనే అంశాలపై సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, నిర్వహణపై అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రధాని పర్యటనలో తుపాకీ కలకలం

### పీఎంవో అధికారినంటూ ఎంట్రీకి యత్నం

ముంబై,సెప్టెంబర్8 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటనకు ముందు బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ( లో భద్రతా కలకలం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ పాల్గొననున్న కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు తాను ప్రధానమంత్రి కార్యాలయం అధికారినని చెప్పుకున్నట్లు సమాచారం. అతని వద్ద నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అధికారిక వివరాల ప్రకారం, ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ప్రాంగణంలో ఈ ఇద్దరిని గుర్తించారు. నకిలీ గుర్తింపు కార్డుతో ఉన్న వ్యక్తిని 24 ఏళ్ల రోహన్ పరేఖ్‌గా గుర్తించారు. అతనితో పాటు ఉన్న అంగరక్షకుడి వద్ద తుపాకీ ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సిబ్బంది తనిఖీల్లో గుర్తింపు కార్డు అనుమానాస్పదంగా కనిపించడంతో పరిశీలించగా అది నకిలీదని తేలింది. నకిలీ గుర్తింపు కార్డును ఎలా సంపాదించాడు? తాను అధికారినని ఎందుకు చెప్పుకున్నాడు? తుపాకీతో ఉన్న బాడీగార్డుతో కలిసి ప్రధాని కార్యక్రమం జరిగే ప్రదేశంలోకి ఎందుకు రావడానికి ప్రయత్నించారు?
భక్తుడు మర్చిపోయిన వస్తువులు అప్పగింతఅనే అంశాలపై ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేస్తోంది. అయితే, ప్రస్తుతానికి ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకునే ఉద్దేశంతో వారు అక్కడికి వచ్చినట్లు ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ సెప్టెంబర్ 8న సాయంత్రం 5:45 గంటల సమయంలో ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026ను ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు జరిగే ఈ ఏడో ఎడిషన్‌లో ఫైనాన్స్ భవిష్యత్తు, ఏజెంటిక్ , టోకెనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీ, డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమ్మిళితంపై చర్చలు జరగనున్నాయి. అంతకుముందు ప్రధాని గుజరాత్‌లోని వడోదరలో రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జాతికి అంకిత కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందులో రూ.20,700 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లోని 326 రూట్ కిలోమీటర్ల మూడు కీలక విభాగాలు ఉన్నాయి.ప్రధాని ముంబై పర్యటనకు ముందు నకిలీ గుర్తింపు కార్డు, తుపాకీతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడటం భద్రతా వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఈ ఘటన వెనుక అసలు ఉద్దేశం ఏంటన్నది క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# భక్తుడు మర్చిపోయిన వస్తువులు అప్పగింత

అమరావతి,సెప్టెంబర్8: తిరుమల కొండపై విధులు నిర్వర్తించే టీటీడీ సిబ్బంది మరోసారి తమ నిజాయతీని, అప్రమత్తతను చాటుకున్నారు. ఓ భక్తుడు పొరపాటున మర్చిపోయిన సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగును విజిలెన్స్ సిబ్బంది సురక్షితంగా అతనికి అప్పగించారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం తిరుమల మార్గంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన పి. కార్తికేయన్ అనే భక్తుడు తన కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరారు. సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో అలిపిరి తనిఖీ కేంద్రం (చెక్‌పాయింట్) వద్ద తనిఖీల అనంతరం, ఆయన తన బ్యాగును అక్కడే మర్చిపోయి తిరుమలకు వెళ్లిపోయారు. విధి నిర్వహణలో ఉన్న విజిలెన్స్ సిబ్బంది అక్కడ పడి ఉన్న బ్యాగును గుర్తించారు. దాన్ని పరిశీలించగా, అందులో విలువైన బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు ఉన్నట్లు గమనించారు. వెంటనే బ్యాగులో లభించిన వివరాల ఆధారంగా భక్తుడు కార్తికేయన్‌ను ఫోన్‌లో సంప్రదించారు.



## శాంసంగ్ కీలక నిర్ణయం..

# భారత్‌లో లేఆఫ్స్

శాంసంగ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. టీవీలు, ఇతర గృహోపకరణాలకు డిమాండ్ తగ్గుతుండటంతో పాటు ఖర్చులు కూడా పెరగడంతో ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించినట్టు తెలుస్తోంది. భారత్‌లో కార్యకలాపాలను పునర్ వ్యవస్థీకరించే దిశగా ఇప్పటికే దాదాపు 100 మందిని తొలగించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. డైరెక్టర్ స్థాయి అధికారులు మొదలు ప్రధాన కార్యాలయంలోని టీమ్ లీడర్లపై తొలగింపుల ప్రభావం ఉన్నట్టు సమాచారం. బ్రాంచ్, ఏరియా మేనేజర్లు కూడా లేఆఫ్స్‌కు గురైనట్టు తెలుస్తోంది. మెమరీ చిప్‌ల ధరల పెరుగుదల, రూపాయి బలహీనంగా ఉండటం, ముడి సరకు ధరలు పెరగడం వంటివి శాంసంగ్ ఇండియా అమ్మకాలు, మార్జిన్లపై ప్రభావం చూపినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.టీవీలు, ఇతర గృహోపకరణాల విభాగానికే ప్రస్తుత తొలగింపులు పరిమితమయ్యాయి. అయితే, లేఆఫ్ విస్తృతి మరింత ఎక్కువగా ఉండవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి. శాంసంగ్ సేల్స్, మార్కెటింగ్ విభాగంలోని 25 శాతం మంది సిబ్బందిపై లేఆఫ్స్ ప్రభావం ఉండే అవకాశం ఉందని సమాచారం. రోజూ కొందరికి టర్మినేషన్ లెటర్లు అందుతున్నాయని లేఆఫ్స్‌కు గురైన వ్యక్తి ఒకరు చెప్పటినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నోటీస్ పీరియడ్ అవసరం లేకుండానే పంపించేస్తున్నారని సదరు వ్యక్తి చెప్పినట్టు తెలుస్తోంది. ఇక తొలగింపునకు గురైన వారికి మూడు నెలల శాలరీ ఇవ్వడంతో పాటు సంస్థలో పని చేసిన ప్రతి సంవత్సర కాలానికి గాను ఒక నెల జీతం అదనంగా కూడా పరిహారంగా ఇచ్చినట్టు కథనాలు వెలువడ్డాయి.ప్రస్తుతం భారత్‌లో స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో కూడా డిమాండ్ తగ్గినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. స్మార్ట్ ఫోన్ అమ్మకాలు 12 శాతం మేర తగ్గాయని చెప్పాయి. ప్రస్తుతం భారత్‌లో శాంసంగ్ ఆదాయంలో దాదాపు 75 శాతం స్మార్ట్ ఫోన్ అమ్మకాల ద్వారా వస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ విభాగంలోని సిబ్బందికి ప్రస్తుతానికి లేఆఫ్స్ ముప్పు తప్పింది. అయితే, దీపావాళి తరువాత మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది.

## భారతీయుల మనీవాలెట్

# వరుస మారుతోంది!




జీతం చేతికి అందగానే కొత్త ఫోన్ కొనడం, కారు కొనడం లేదా విహారయాత్రలకు వెళ్లడం గురించి ఎక్కువగా ఆలోచించే భారతీయ కుటుంబాలు, ఇప్పుడు తమ ప్రాధాన్యతలను మార్చుకుంటున్నాయి. ప్రతి నెలా వచ్చే ఆదాయంలో ఎంత మొత్తం సొంత ఇంటి కోసం కేటాయించాలి, ఎంత పొదుపు లేదా పెట్టుబడి పెట్టాలి, ఆపత్కాల నిధి (జుఎవతీస్త్రవఅషువ ఖీబఅఎ) ఎంత దాచుకోవాలనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాయి. 'హోమ్ క్రెడిట్ ఇండియా' ఇటీవల విడుదల చేసిన 'ది గ్రేట్ ఇండియన్ వాలెట్ 2026' నాల్గవ ఎడిషన్ నివేదిక ప్రకారం, భారతీయ వినియోగదారులు కేవలం వస్తువులను కొనుగోలు చేయడం నుంచి భావి తరాల కోసం ఆస్తులను సృష్టించే వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు.

వినియోగదారుల ఆర్థిక లక్ష్యాలలో సొంత ఇల్లు కొనుగోలు చేయడం అత్యంత కీలకమైన అంశంగా మారింది. నివేదిక ప్రకారం, సర్వేలో పాల్గొన్న వారిలో 31శాతం మంది రాబోయే ఐదేళ్లలో సొంత ఇల్లు కొనాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మహిళల్లో ఈ ఆకాంక్ష మరీ ఎక్కువగా ఉంది. దాదాపు 40శాతం మంది మహిళలు సొంతింటి కలను తమ ప్రధాన ఆర్థిక లక్ష్యంగా పేర్కొన్నారు.

**పెరుగుతున్న పొదుపు, పెట్టుబడులు**

ఖర్చుల కంటే పొదుపుకే భారతీయులు ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నారు. సర్వేలోని 46శాతం మంది తాము గతంతో పోలిస్తే పొదుపు పెంచామని చెప్పగా, 44శాతం మంది పెట్టుబడులను పెంచామని తెలిపారు.

తరాల వారీగా చూస్తే, జనరేషన్-జెడ్‌అత్యధికంగా 58శాతం పొదుపు చేస్తూ అగ్రస్థానంలో ఉంది. మిలీనియల్స్ 53శాతం, +వఅ ౩ 44శాతం మేర పొదుపు చేస్తున్నారు.

యువత వినోదం, స్థానిక పర్యటనల వంటి వాటికి ఖర్చు చేస్తున్నప్పటికీ, దానికి సమాంతరంగా పెద్ద ఆర్థిక లక్ష్యాల కోసం పొదుపు చేయడాన్ని అలవాటు చేసుకుంటున్నారు.

**ఆస్తి సృష్టి, వ్యాపార ఆకాంక్షలు**

ఇంటి కొనుగోలుతో పాటు సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా ఉన్న వ్యాపారాన్ని విస్తరించడం కూడా ఒక ముఖ్య లక్ష్యంగా మారింది. 25శాతం మంది రాబోయే ఐదేళ్లలో నూతన వ్యాపారం వైపు అడుగులు వేయాలని భావిస్తున్నారు. వర్గంలో ఇది అత్యధికంగా 31శాతంగా ఉంది. పురుషులలో 26శాతం, మహిళల్లో 20శాతం మంది వ్యాపార ఆలోచనలను కలిగి ఉన్నారు.

# వంటల్లో ఇంగువను తప్పనిసరిగా వేయాల్సిందే

## దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

భారతీయ వంటకాలలో రుచితోపాటు జీర్ణక్రియకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. అందుకే తరతరాలుగా వంటల్లో కొన్ని సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేకమైన వంట పద్ధతులను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా పప్పులు, శనగలు, చిక్కుళ్ల వంటి ఆహార పదార్థాలు కొంతమందిలో గ్యాస్, కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఇలాంటి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసుకునేందుకు భారతీయ వంటగదిలో పాటించే సంప్రదాయ పద్ధతుల్లో ఇంగువ వాడకం కూడా ఒకటి. గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి జీర్ణ సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. పప్పులు, బీన్స్, కందులు, కొన్ని రకాల కూరగాయలు తిన్న తర్వాత కొందరిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే వీటిలో ఫైబర్, ప్రొటీన్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, సరిగ్గా తయారు చేయకపోతే కొంతమందికి జీర్ణం కావడం కష్టంగా ఉంటుంది.

జీర్ణ సమస్యలకు చెక్..ఇలాంటి సందర్భాల్లో ఇంగువ ఉపయోగపడే అవకాశం ఉంటుందని సంప్రదాయ వంట విధానాలు సూచిస్తున్నాయి. ఆహారంలో కొద్దిగా ఇంగువను కలపడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, పొత్తికడుపులో అసౌకర్యం వంటి సమస్యలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని



ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే పప్పులు, బీన్స్, కందులు వంటి ఆహార పదార్థాలను వండేటప్పుడు ఇంగువను ఉపయోగించే అలవాటు భారతీయ వంటల్లో చాలాకాలంగా ఉంది. ఇంగువలోని కొన్ని సమ్మేళనాలు జీర్ణక్రియకు సంబంధించిన ఎంజైమ్‌ల కార్యకలాపాలను ప్రేరేపిస్తాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్యాంక్రియాటిక్ అమైలేజ్, లైపేజ్ వంటి జీర్ణ ఎంజైమ్‌లపై ఇవి ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. అందువల్ల ఇంగువ కేవలం ఆహారానికి ప్రత్యేకమైన రుచిని, వాసనను అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా తోడ్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

**ఇవి కూడా ముఖ్యమే..**

అయితే జీర్ణక్రియకు ఉపయోగపడే సంప్రదాయ పదార్థం ఇంగువ ఒక్కటే కాదు. ఆహారాన్ని నానబెట్టడం, మొలకెత్తించడం, పులియబెట్టడం, నెమ్మదిగా ఉడికించడం వంటి సంప్రదాయ వంట పద్ధతులు కూడా కొన్ని ఆహార పదార్థాలను సులభంగా జీర్ణం అయ్యేలా చేయడంలో సహాయపడతాయి. ఈ పద్ధతులు ఆహారంలోని నిర్మాణాన్ని మార్చడంతో పాటు జీర్ణక్రియకు ఆటంకం కలిగించే కొన్ని సమ్మేళనాలను తగ్గించి, పోషకాలు శరీరానికి అందుబాటులోకి రావడానికి సహాయపడే అవకాశం ఉంటుంది.

# మహిళల్లో గుండె పోటు వచ్చే ముందు కనిపించే లక్షణాలు ఇవే..

## ఇవి కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే..

గుండెపోటు అంటే వెంటనే గుర్తొచ్చేది ఛాతిలో తీవ్రమైన నొప్పి. అయితే మహిళల్లో గుండెపోటు లక్షణాలు చాలాసార్లు ఇంత స్పష్టంగా కనిపించవు. సాధారణ అలసట, ఒత్తిడి, వయసు పెరగడం లేదా మెనోపాజ్ కారణంగా వచ్చిన మార్పులుగా భావించి కొన్ని లక్షణాలను మహిళలు నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గుండెపోటుకు కొన్ని వారాల ముందే కనిపించే అసాధారణ అలసటను ఏమాత్రం తేలికగా తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మహిళల్లో గుండె సంబంధిత సమస్యలను గుర్తించడంలో ఆలస్యం జరిగే అవకాశం ఉంటుంది. ఛాతి నొప్పితో పాటు అసాధారణంగా అలసటగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, నిద్రలో మార్పులు వంటి లక్షణాలు కూడా గుండెకు సంబంధించిన సమస్యలకు సంకేతాలు అవుతాయి. ఈ లక్షణాలను ఒత్తిడి, ఆందోళన, గ్యాస్ లేదా అజీర్ణం వంటి సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తే చికిత్స ఆలస్యమయ్యే ప్రమాదం మహిళల్లో గుండెపోటుకు ముందుగా కనిపించే ముఖ్యమైన హెచ్చరిక సంకేతాల్లో అసాధారణమైన అలసట ఒకటి. ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా సాధారణం కంటే ఎక్కువగా అలసటగా అనిపించడం, రోజువారీ పనులు చేయడానికే శక్తి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. శరీరానికి రక్తప్రసరణ తగ్గడం వల్ల శక్తి స్థాయిలు తగ్గి ఈ విధమైన అలసట ఏర్పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గుండెపోటుకు కొన్ని వారాల ముందు ఇలాంటి మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి కూడా కారణాలే..మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం, కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర, మెనోపాజ్, శారీరక శ్రమ లేకపోవడం వంటి అంశాలు మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. అనారోగ్యకరమైన జీవనశైలి, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాల అధిక వినియోగం, నియంత్రణలో లేని ఒత్తిడి కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అకస్మాత్తుగా ఛాతిలో అసౌకర్యం, కారణం తెలియని తీవ్రమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా దవడ, చేయి, మెడ, వీపు వైపు వ్యాపించే నొప్పి కనిపిస్తే అత్యవసర



వైద్య సహాయం తీసుకోవాలి. ముఖ్యంగా లక్షణాలు కొన్ని నిమిషాలకంటే ఎక్కువసేపు కొనసాగితే ఆలస్యం చేయకుండా సమీప అత్యవసర విభాగాన్ని సంప్రదించడం అవసరం.

ఏం చేయాలి..గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి మహిళలు గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానానికి దూరంగా ఉండడం, రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచడం, మధుమేహాన్ని అదుపులో ఉంచడం వంటి చర్యలు చేపట్టాలి.

# పోషకాల కోసం సప్లిమెంట్లను తీసుకోవాల్సిన పనిలేదు..

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలను పొందడానికి సమతుల్యమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే రోజువారీ ఆహారం ద్వారా లభించే పోషకాలపై అవగాహన లేకపోవడంతో చాలామంది అవసరం ఉన్నా లేకపోయినా సప్లిమెంట్లపై ఆధారపడుతున్నారు. కానీ మనం తీసుకునే సాధారణ ఆహారంలోనే అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పోషకాలు సమృద్ధిగా ఉన్న వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలోని అనేక కీలక విధులు సక్రమంగా కొనసాగుతాయి. పండ్లు, కూరగాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. అలాగే చేపల్లో లభించే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు గుండె, మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అందువల్ల ముందుగా రోజువారీ ఆహారం ద్వారా మనకు ఏయే పోషకాలు అందుతున్నాయో తెలుసుకోవడం అవసరం.

**విటమిన్ బి12..**

విటమిన్ బి12 ప్రధానంగా జంతు ఆధారిత ఆహారాల్లో లభించే నీటిలో కరిగే విటమిన్. ఎర్ర రక్త కణాలు, డీఎన్ఏ తయారీలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా ఇది అవసరం. విటమిన్ బి12 లోపిస్తే రక్తహీనతతోపాటు జ్ఞాపకశక్తి తగ్గడం, ఆలోచనా సామర్థ్యానికి సంబంధించిన సమస్యలు వంటి నాడీ



సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి. ఉడికించిన గుడ్లు, ఫోర్టిఫైడ్ సెరియల్స్, పెరుగు, పాలు, సాల్మన్ చేపలు బి12కు మంచి ఆహార వనరులుగా సూచిస్తున్నారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంతోపాటు చర్మం, కార్టిలేజ్, రక్తనాళాల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. గాయాలు మానడానికి అవసరమైన కొల్లాజెన్ తయారీలో కూడా ఇది కీలకం. మొక్కల ఆధారిత ఆహారాల్లో ఉండే ఐరనును శరీరం గ్రహించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. టమాటాలు, స్ట్రాబెర్రీలు, కివీ, నారింజ, ఎర్ర క్యాప్సికమ్, జామ వంటి వాటిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు..ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు శరీరానికి అవసరమైన పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వుల్లో ఒకటి. ఈపీఏ, డీహెచ్ఏ, ఏఎల్ఏ వంటి ఒమేగా-3 రకాలు గుండె, మెదడు ఆరోగ్యానికి ముఖ్యమైనవి. ఇవి శరీరంలో వాపులను తగ్గించడంలో సహాయపడడంతోపాటు గుండె జబ్బులు, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. మొక్కల ఆధారిత ఏఎల్ఏ కోసం కనోలా ఆయిల్, అవిసె గింజలు, వాల్‌నట్స్, చియా గింజలు, అవిసె గింజల నూనె తీసుకోవచ్చు. ఈపీఏ, డీహెచ్ఏ కోసం సాల్మన్, హెర్రింగ్ వంటి చేపలు మంచి వనరులు. పొటాషియం శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడటంతోపాటు నాడుల పనితీరు, కండరాల సంకోచాలకు అవసరం. రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది.



# నెట్‌ఫ్లిక్స్‌లోకి త్వరలో 'విశ్వనాథ్ అండ్ సన్స్'

'వీరభద్రుడు' (తమిళంలో 'కరుప్పు') విజయం తర్వాత కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా నటించిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. ఇందులో మమితా బైజు కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలపై వచ్చిన ఈ కుటుంబ కథా చిత్రం థియేటర్లలో భారీ విజయాన్ని సాధించింది. ఇక ఇప్పుడు ఓటీటీలో విడుదలకు రెడీ అయ్యింది. ఈ వారమే స్ట్రీమింగ్ కానుంది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఇంటర్నేషనల్ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్‌ను నెట్‌ఫ్లిక్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. సెప్టెంబర్ 11వ తేదీ నెట్‌ఫ్లిక్స్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' స్ట్రీమింగ్ కానుంది. ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేశారు. ఇప్పుడు ఆ రెండు భాషలతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ స్ట్రీమింగ్ చేయనున్నారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాకు మొదటి రోజు నుంచి పాజిటివ్ టాక్ లభించింది. థియేటర్లకు జనాలు భారీగా వచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు రూ. 260 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసిందని ట్రేడ్ వర్గాల టాక్. సూర్య, మమితా బైజు జంటగా నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'లో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, సునీల్ రెడ్డి, నాజర్, హర్ష చెముడు, హారిక తదితరులు ప్రధాన పాత్రలలో కనిపించారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతాన్ని సమకూర్చారు. ఈ సూపర్ హిట్ ఫ్యామిలీ డ్రామా ఓటీటీ వీక్షకులను ఎంత వరకు మెప్పిస్తుందో చూడాలి.



# నగ్నంగా నిలబెట్టేవారు..

సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్, నటి సందీపా విర్క్ తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత భయానకమైన దినాలను గుర్తుచేసుకుని తీవ్ర ఆవేదనకు గురయ్యారు. రూ.6 కోట్ల మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి సందీపా విర్క్ దాదాపు నాలుగున్నర నెలల పాటు ఢిల్లీలోని తీహార్ జైలులో గడపాల్సి వచ్చింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సందీపా విర్క్.. జైలులో తాను అనుభవించిన దారుణ పరిస్థితులను, అవమానాలను బయటపెట్టారు. జైలులో ఖైదీలను తనిఖీ చేసే పద్ధతి అత్యంత అమానుషంగా ఉంటుందని సందీపా చెప్పుకొచ్చారు. లోపలికి వెళ్లగానే సిబ్బంది బట్టలు విప్పించి ప్రైవేట్ పార్టులపై టార్చ్ లైట్ వేసి తనిఖీ చేస్తారని.. చలికాలంలోనూ ఇష్టారీతిన దుస్తులు తొలగించి అవమానిస్తారని వాపోయారు. ఇంత కఠినంగా శరీరాన్ని తనిఖీ చేస్తున్నప్పుడు జైలు లోపలికి మొబైల్ ఫోన్లు, డ్రగ్స్ ఎలా వస్తున్నాయని ఆమె ప్రశ్నించారు. జైలులో డబ్బు ఉంటే ఏదైనా సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక రోజులోనే రెండు మూడు సార్లు దుస్తులు ఊడదీసి తనిఖీలు చేసేవారని.. ఆ వందలాది తనిఖీల సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని సందీపా విర్క్ వెల్లడించారు. "మహిళా సిబ్బందే కదా చూస్తోంది, దుస్తులు తీస్తే తప్పేంటి?" అని కొందరు తేలికగా మాట్లాడుతున్నారని సందీపా విర్క్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా జైలులోని ఆహారం, టాయిలెట్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండేవని.. మొదటిరోజే తనను 25-26 మంది ఉన్న గదిలో నెట్టివేశారని సందీపా విర్క్ గుర్తుచేసుకున్నారు.ఒత్తిడి తట్టుకోలేక తాను జైలులో ఉన్న సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని కూడా భావించినట్లు కన్నీటిపర్యంతమయ్యారు.

# 'ఫౌజీ' సెట్ లో ప్రమాదం జరగలేదు



ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా 'సీతా రామం' వంటి విజయం తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న సినిమా 'ఫౌజీ' . ఆల్రెడీ విడుదలైన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచింది. సినిమాపై పాజిటివ్ బజ్ నెలకొంది. అది పక్కన పెడితే... కొన్ని నెలల క్రితం ఈ సినిమా షూటింగ్ చేసేటప్పుడు బాలీవుడ్ నటుడు రాజేష్ శర్మను ఓ కీటకం (విష పురుగు) కుట్టడంతో అనారోగ్యానికి గురి అయ్యారని, ఆయన ఆసుపత్రి పాలయ్యారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. ఆ వార్తల్లో నిజం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అసలు నిజాలను బయట పెట్టారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రభాస్ సినిమా 'ఫౌజీ' షూటింగ్ పూర్తి చేసుకుని దట్టమైన చెట్ల మధ్య టెక్నీషియన్లతో రాజేష్ శర్మ మాట్లాడుతున్న సమయంలో ఆయన్ను ఓ కీటకం కుట్టిందని జూలై నెలలో బెంగాలీ యాక్టర్ సుదీప ఛటర్జీ తెలిపారు. అప్పట్లో అది పెద్ద సమస్యగా అనిపించలేదని, దాంతో రాజేష్ శర్మ నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. చిత్రీకరణ ముగిసిన ఆరు గంటలకు కాలులో తీవ్రమైన నొప్పి కలగడంతో కోల్‌కతాకు ప్రయాణిస్తున్న విమానంలో రాజేష్ శర్మకు విపరీతమైన జ్వరం వచ్చిందని, పరిస్థితి విషమించడంతో కోల్‌కతాలోని మణిపాల్ ఆసుపత్రిలో చేర్పించినట్లు సుదీప ఛటర్జీ వివరించారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన ఆరోగ్యంపై జరిగిన ప్రచారాన్ని రాజేష్ శర్మ ఖండించారు. తాను 'ఫౌజీ' సెట్స్‌లో అనారోగ్యానికి గురైనట్లు వచ్చిన వార్తల్లో అసలు నిజం లేదని ఆయన తెలిపారు. ఆ అంశం గురించి రాజేష్ శర్మ మాట్లాడుతూ... "అది ముమ్మాటికీ అబద్ధమే. ప్రభాస్ 'ఫౌజీ' సినిమా సెట్స్‌లో నాకు ఏం జరగలేదు. నేను అనారోగ్యానికి గురి కావడం వెనుక ప్రభాస్ కానీ, ఆయన సినిమా యూనిట్ కానీ ఎంత మాత్రం బాధ్యులు కారు. వాళ్ళందరూ మంచి వ్యక్తులు" అని చెప్పారు. హైదరాబాద్‌లో షూటింగ్ చేసిన సమయంలో తనకు ఎటువంటి ఇబ్బంది తలెత్తలేదని, కోల్‌కతాకు వచ్చిన ఒకట్రెండు రోజుల తర్వాతే పరిస్థితి విషమించిందని... తీవ్రంగా మారిందని రాజేష్ శర్మ వివరించారు.

# ఆదర్శ కుటుంబం వాయిదా



విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఆదర్శ కుటుంబం'. ఈ కాంబినేషన్ కావడంతో సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, బ్రహ్మాజీ, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అయితే గత కొన్ని రోజులుగా సినిమా రిలీజ్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. అప్‌డేట్స్ ఆలస్యం కావడంతో సినిమా అక్టోబర్ 2న విడుదల కాకపోవచ్చనే ప్రచారం జరిగింది. అక్టోబర్ 16కు వాయిదా పడుతుందనే వార్తలు కూడా వినిపించాయి. దీంతో వెంకీ అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. ఈ రూమర్లకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెక్ పెట్టారు. అప్‌డేట్స్ ఆలస్యమైనందుకు అభిమానులకు క్షమాపణలు చెప్పారు. అదే సమయంలో 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తుందని స్పష్టం చేశారు. గాంధీ జయంతితో పాటు దసరా సెలవులు కూడా కలిసిరావడంతో ఈ రిలీజ్ డేట్ సినిమాకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. . నాగవంశీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం వచ్చే వారం ప్రారంభంలో టీజర్ విడుదల కానుంది. రెండో వారంలో ఫస్ట్ సింగిల్ రానుంది. సెప్టెంబర్ చివరి వారంలో థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయనున్నారు. ఇవే కాకుండా ప్రతి వారం ఒక మ్యూజికల్ కంటెంట్‌ను కూడా విడుదల చేయనున్నారు.

# మోక్షజ్ఞ బర్త్ డేకి ఫ్యాన్స్‌కి ట్రీట్..

గోపీచంద్ మలినేని దర్శకత్వంలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తోన్న ఎన్‌బీకే 111 మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. గత కొంతకాలంగా ఎన్‌బీకే 111 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు తాజాగా టైటిల్ ఖరారు చేశారు. బాలయ్య కుమారుడు నందమూరి మోక్షజ్ఞ తేజ పుట్టినరోజును పురస్కరించుకుని టైటిల్‌ను రివీల్ చేశారు. బాలయ్య - గోపీచంద్ మలినేని మూవీకి దాదా అనే టైటిల్‌ను కన్ఫర్మ్ చేస్తూ మేకర్స్ పోస్టర్ విడుదల చేశారు. దీనికి సంబంధించి పోస్ట్ వైరల్ అవుతోంది. వీరశివారెడ్డి వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ- గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ కావడంతో ఎన్‌బీకే 111పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు ఈ సినిమాకు టైటిల్ ఏంటన్నది మాత్రం నిర్మాతలు ప్రకటించలేదు. అయితే అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ.. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్‌బీకే 111 టైటిల్‌ను రివీల్ చేశారు. ఈ మేరకు దాదా పేరుతో టైటిల్ గ్లింప్స్ విడుదల చేశారు. బాలయ్య స్టైలిష్‌గా ఎంట్రీ ఇచ్చారు. సూపర్‌స్టార్ కృష్ణ హిట్ మూవీ అగ్నిపర్వతంలోని పాపులర్ డైలాగ్ అగ్గి పెట్టుందా అని అడుగుతూ పూనకాలు తెప్పించారు బాలయ్య. అరేయ్ ఏరే.. నాకు గురిపెట్టడానికి ఒంటిలో పొగరు, వేలికి ట్రిగ్గరు ఉంటే సరిపోదు, బుల్లెట్స్‌కి బలుపుండాలి, గన్స్‌కి గట్స్ ఉండాలి అంటూ తన మార్క్ పంచ్



డైలాగ్‌తో అభిమానులను అలరించారు. దాదాలో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలయ్యను ఢీకొట్టే పవర్‌ఫుల్ విలన్‌గా హీరో మంచు మనోజ్ కనిపించనున్నారు. మిగిలిన నటీనటుల వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవల పెద్దితో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ప్రముఖ నిర్మాత వెంకట సతీశ్ కిలారు తన వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై దాదా సినిమాను నిర్మిస్తున్నారు. బాలయ్య ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా.. కాంతార ఫేమ్ అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. బుర్రా సాయి మాధవ్ తన మార్క్ పంచ్ డైలాగులను రాస్తున్నారు.